

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం
1 జూన్ 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల








## ఘనంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల

# వివాహ వార్షికోత్సవ వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి దంపతులు, ఆలయ ఇంచార్జి ఎం.వెంకటేశ్వర్లు, అభిమానుల ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి నగరానికి చెందిన ఆర్య వైశ్య మహిళలు, వాసవి మహిళలు అభిమానులు ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు జరిగాయి. ఆలయంలో వేంచేసి వున్న సకల దేవతలకు శిద్దా రాఘవరావు దంపతుల పేరుతో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్



చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా నాయకురాలు కొనిజేటి సువర్ణ, ఏ,అరుణ, పల్లపోతు పద్మ, గుర్రం లక్ష్మి, నాళం లక్ష్మి, శారద, ఆలయ మేనేజర్ అద్దంకి శ్రీరామచంద్రమూర్తి, ఎం.వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, అభిమానులు పాల్గొన్నారు.

### శ్రీవారిని దర్శించుకున్న శిద్ధా దంపతులు

వివాహ వార్షికోత్సవం సందర్భంగా తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో శిద్దా రాఘవరావు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. వేదపండితులు, ఆలయ అధికారులు రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా చర్యలు**

**కౌంటింగ్ విధుల సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు**

**మీడియాకు ప్రత్యేక సెంటర్, ప్రతి రౌండ్‌కు ఫలితాలు అందేలా ప్రత్యేక చర్యలు**

**మీడియాతో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీ సెగ్మెంట్స్‌కు సంబంధించి ఒంగోలు శివారు ప్రాంతంలో వున్న రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయా కౌంటింగ్ కేంద్రాలలో 14 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవీఎంల కౌంటింగ్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్వైజర్, (గజెటెడ్), ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, అదే విధంగా పోస్టల్ బాలెట్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక సహాయ రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్ (గజెటెడ్), ఇద్దరు కౌంటింగ్ అధికారులు (గజెటెడ్), ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. అదే విధంగా ఈటిపిబీస్ కు సంబంధించి ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక ఎఆర్ఓ ఉంటారని అన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళుటకు సిబ్బందికి, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



ఏయే బ్లాక్‌లలో ఏయే నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుందో అందరికీ అర్థం అయ్యేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కోసం కౌంటింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు వారికి అవసరమైన శిక్షణా కార్యక్రమాన్ని కూడా విడతల వారీగా ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు విధులు కేటాయింపులో భాగంగా ఈ నెల 22వ తేదీన మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 2వ తేదీ రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను, అలాగే జూన్ 4న కౌంటింగ్ రోజు ఉదయం 6 గంటలకు 3వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ రోజున సుమారు 2400 మంది ఏజెంట్స్, 1500 మంది కౌంటింగ్ సిబ్బంది, సుమారు 1000 మంది పోలీసు సిబ్బంది కౌంటింగ్ విధులకు హాజరగుచున్నందున వారికీ వేరు వేరుగా గుర్తింపు కార్డులు జారిచేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ విధులకు హాజరగు అభ్యర్ధులకు, ఏజెంట్స్‌కు సిబ్బందికి వేరువేరుగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటుచేయడం జరిగిందని, పార్కింగ్ ప్రదేశాల నుండి కౌంటింగ్ ప్రదేశానికి డ్రాప్ చేయడానికి ప్రత్యేకంగా వాహనాలను కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మెడికల్ ఎమర్జెన్సి కొరకు ప్రత్యేకంగా మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ ఏర్పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు, నిరంతరం విద్యుత్ సరఫరా, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు తాగునీరు, భోజన వసతి సౌకర్యాల కల్పనపై ప్రత్యేకంగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పనిచేసి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, మీడియా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మీడియా వారికీ ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు రౌండ్ వారీ ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు మీడియా వారికీ అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేలా ప్రతి నియోజక వర్గానికి ఒక పరిశీలకులను, అలాగే 300 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు: ఎస్పీ

ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4న రైజ్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మూడంచెల విధానంలో బందోబస్తు ఏర్పాట్లతో పాటు 200 సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుచున్నదని ఎస్పీ తెలిపారు. అలాగే కౌంటింగ్ రోజున జిల్లాలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ వివరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు ఎలాంటి ఆయుధాలతో రాకూడదు, మత్తు పదార్థాలు సేవించి రాకూడదని, కౌంటింగ్ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్.పి తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. హెూటళ్లు, లాడ్జీల్లో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని వివరించారు. కౌంటింగ్ రోజున ఎవరైనా విజయోత్సవాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే కౌంటింగ్ రోజున ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతవరణంలో పూర్తీ చేయడానికి జిల్లా యంత్రాగానికి తమ వంతు సహకారం అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను, పోటీలో వున్న అభ్యర్డులను, ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్, మీడియా, కంపలేషన్ సెంటర్ సిబ్బందికి శిక్షణ





బాపట్ల మేజర్ న్యూస్: ఓట్ల లెక్కింపు విధులకు నియమితులైన వారంతా సమర్ధతతో పని చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. కమ్యూనికేషన్ సెంటర్, మీడియా సెంటర్, కంపెలేషన్ సెంటర్‌లోని సిబ్బందికి శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు, పొరపాట్లు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారి చెప్పారు. అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. క్రమ శిక్షణతో మెలగాలన్నారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఆర్వోల సూచనలు పాటించాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఆర్వోలు ధ్రువీ కరించిన తదుపరి ఓట్ల లెక్కింపు వివరాలను మీడియాకు ప్రకటించాలని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు విధులలో ఉన్నవారంతా చాలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికా రులు, సిబ్బంది విధివిధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, డిఐపీఆరోఓ సహాయ సంచాలకురాలు కె.సుభాషిణి, ఎపి ఎంఐపి పీడీ వెంకట రమణ, ఏ-సెక్షన్ పర్య వేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వైద్యం పొందుతూ మరణించిన సైనికుడికి నివాళులర్పించిన తాండ్ర





బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు కావూరి సుబ్రహ్మణ్యం రెడ్డి ఇటీవల చీరాల ప్రాంతంలో హైవే పై జరిగిన యాక్సిడెంట్ లో గాయపడి గుంటూరు లలితా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించటం బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. బాపట్లలోని మాజీ సైనికులతో కలిసి బేతపూడి గ్రామంలో మరణించిన కావూరి సుబ్రహ్మణ్యం రెడ్డి పార్థీవ దేహంపై జాతీయ జెండాను కప్పి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మాజీ సైనికుల అందరి తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమంగా మరణించిన సుబ్రహ్మణ్యంరెడ్డికి పెద్దఎత్తున జోహార్లు అర్పించి భారత మాతకు జేజేలు పలికారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, సిహెచ్ వి.కృష్ణారావు, భక్కా రామకృష్ణా రెడ్డి, గోవర్దన్ రెడ్డి, పోతురాజు రెడ్డి, వెంకటకృష్ణ రెడ్డి, నంగు రాంప్రసాద్ రెడ్డి, విజయ్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, శేషు రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



## బాపట్లలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమములో భాగంగా పొగాకు వినియోగంకు వ్యతిరేకంగా డీఎంహెచ్ఓ ఆఫీస్ నుంచి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా డి ఎంహెచ్ఓ కార్యాలయం వద్దా మానవహారంగా ఏర్పడి పొగాకు వినియోగాన్ని వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, నినాదాలు ఇవ్వడం జరిగింది తదనంతరం డి ఎం హెచ్ ఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఫొగాకు పరిశ్రమలు జోక్యం నుండి పిల్లలను రక్షించుతా అనే నినాదంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ నిన్నటి నుండి 20 రోజులపాటు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక కార్యచరణను ప్రకటించారు ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థను పొగాకు రహిత విద్యాసంస్థలుగా ప్రకటించడం గ్రామాలలో పొగాకు వినియోగాన్ని రూపుమాపే దిశగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సిగరెట్ పొగాకు ఉత్పత్తుల చట్టం- 2003 కఠినంగా అమలు పరచడం కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎహెచ్వో డాక్టర్ రమాదేవి, డి ఐ ఓ. టి.వెంకటేశ్వర్లు, డి ఎం పి ఓ జి. రోహిణి, ఎన్ సి డి పి ఓ డాక్టర్ సౌజన్య కార్యక్రమం గురించి వివరించారు. ఎన్ టి సి పి. పి. సుజాత, బి రమేష్ మొదలగు ఏ ఎన్ ఎం ఎస్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రూ.45,000 విలువచేసే గోవా మద్యం సీజ్



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్ట్ పురం గ్రామంలో నాన్ డ్యటీ పైడ్ లిక్కర్ కేసు నమోదు చేసి ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు అండ్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బాపట్ల. కేసు వివరాలు ఇలా ఉన్నాయి ఎస్పీ, ఏ ఎస్ పి ఆదేశాలు మేరకు 31.05.2024 న స్టువర్ట్ పురం గ్రామం బాపట్ల మండలం నందు ఒక నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ కేసు నందు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగినది వీరి వద్దనుంచి 420 గోవా మద్యం బాటిళ్లు మరియు సెల్ ఫోన్ సీజ్ చేయడమైనది. ఏ1 ఉయ్యాల ఆనంద్, తండ్రి: బాబు, నివాసం:స్టువర్ట్ పురం, ఏ 2 ఉయ్యాల అరుణ, భర్త-ఉయ్యాల ఆనంద్, నివాసం:స్టువర్ట్ పురం.నేరం జరిగిన ప్రదేశం:స్టువర్ట్ పురం గ్రామం పై తెల్పిన ముద్దాయిల ఇంటివద్ద.

సీజ్ చేసిన ప్రాపర్టీ వివరములు:

1. (380) - 180 ఎం ఎల్ పరిమాణం కలిగిన ఓ క్లాసిక్ విస్కీ బాటిల్స్
2.(40)- 180 ఎం.ఎల్ పరిమాణం కలిగిన మ్యాన్షన్ హౌస్ బ్రాందీ బాటిల్స్
3. ఒక సెల్ ఫోన్

కేసును సెక్షన్ 7 ఆర్/ డబ్ల్యు బి) (ఐ) ఆఫ్ ఏపీ. ప్రొహిబిషన్ యాక్ట్ 1995 గా నమోదు చేయడం జరిగినది. ఈ కేసు నందు పట్టుబడిన మద్యం విలువ సుమారు 45,000/- .ఈ రైడ్ లో సెబ్ సీఐ వి.వెంకటేశ్వర్లు, సెబ్ ఎస్సై పి.గీతిక, కానిస్టేబుల్ ఆర్.శిరీష లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మహమ్మారి క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్న బాధితుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటం తో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ను సంప్రదించగా సభ్యుల ఆమోదంతో గౌరవ అధ్యక్షులు వెజెండ్ల శ్రీనివాసరావు వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెరుగైన చికిత్స కోసం అవసరం అయ్యే ఆర్థిక నిధులను అందించాలని కోరారు.తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు యాసం రాజా రమేష్, చామర్తి సుబ్బారావు, బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న నాగేశ్వరరావు, బిజిలి కుమార్‌లు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నప్పుడు ఉపాధ్యాయ వృత్తిలో ఉండే బాధలను మర్చిపోతామని ఉపాధ్యాయులు కాటూరి నాగేశ్వరావు, బిజిలి కుమార్ లు అన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో జానపద- సంస్కృతి సంబరాల కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి మండలం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన కాటూరి నాగేశ్వరరావు, బిజిలి కుమార్ ఉపాధ్యాయులు గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో కె ఎస్ లక్ష్మణరావు, ఎన్ ఏ టి ఎస్ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఒడిదుడుకులను ఎదుర్కొని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ఇలాంటి ఉత్తమ అవార్డులతో సన్మానించడం గర్వంగా ఉంటుందని వారు అన్నారు. మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్, తోటి ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సాంబయ్య నాయక్ మాస్టర్, సంశుద్దిన్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 26,27,28 జివోలను రద్దు చేయాలి

### –సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా గ్రూప్ 3,4 పోస్టులను భర్తీ చేయకుండా అవసరానికి కాంట్రాక్ట్,కారుణ్య నియామకాలు చేపట్టి యువతను ప్రభుత్వం సర్వీసెస్ లో నియమించకపోవడం దుర్మార్గమని సిపిఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు.

శుక్రవారం భట్టిప్రోలు లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి చూపలేని ప్రభుత్వాలు ఏకపక్షంగా ఈ ఏడాది మార్చి 12న 26, 27, 28 జీవోలను తీసుకు వచ్చి మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటి వరకు గ్రూప్ 2,3,4 కు టైప్ రైటింగ్ అర్హతను తొలగించి సిపిటి కోర్స్ ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన విధించిందని ఆయన చెప్పారు. ఇప్పటికే టైప్ లో ఉత్తీర్ణులైన లక్షలాది మంది నిరుద్యోగులను మరో పరీక్షకు వెళ్ళమంటే శ్రమతో పాటు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిఉందని బాలాజీ తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 12న విడుదల చేసిన 26,27,28 జివోలను రద్దు చేసి గ్రూప్ 2,3,4 నియమాకాలను పాత నిబంధనల ప్రకారం చేపట్టాలని లేనిచో ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం సాగిస్తామని బాలాజీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, విష్ణుమొలకల శ్రీనివాసరావు,వంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అల్లర్లకు పాల్పడొద్దు

**జిల్లావ్యాప్తంగా 3వ తేదీ నుండి 5 వరకు**

**144 సెక్షన్ అమలు**

**విజయోత్సవ ర్యాలీలు, బాణ సంచా పేల్చడం నిషేదం**

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు శాంతియుతంగా, ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా జూన్ నెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 5వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు రోజు, లెక్కింపుకు ముందు రోజు, లెక్కింపు తర్వాత రోజు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నలుగురు లేదా అంత కంటే కంటే ఎక్కువమంది గుమికూడడం, బహిరంగ సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం గాని, బాణసంచా పేల్చడం లేదా కాల్చడం లేదా రవాణా చేయడం గానీ చేయరా దన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఆత్మీయ వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం పోలీసు శాఖలో సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీసుశాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై టి.సి కృష్ణయ్య, కనిగిరి పోలీస్ స్టేషన్ విధులులో నిర్వహిస్తున్న చాంద్ బాషా, రిజర్వ్ ఆర్మ్ విధులు నిర్వహిస్తున్న యన్. రాఘవరావు, గంగాధర్ రావులను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుమిత్ సునీల్ శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగానంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పోలీస్ ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచు కుంటుందన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏఓ సులోచన, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఎలక్షన్ సెల్ సీఐ సూర్యనారాయణ, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమేష్ కృష్ణ, సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేవిడ్ మృతి తీరని లోటు: డిఎస్‌పి



దర్శి మేజర్ న్యూస్. దర్శి పోలీస్ స్టేషన్లో హోమ్ గార్డ్ గా పని చేస్తున్న దేవిడ్ రత్న కుమార్, (56) గుండె పోటు తో మృతి చెందారు. దేవిడ్ పోలీస్ శాఖలో చేరినప్పట నుండి దర్శి డి.సి.పి, సి. ఐ, ఐస్.ఐగా డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ పలువురు తో స్నేహ బంధం కల్గి ఉండే వాడు. ఆయన మృత దేహాని దర్శి డి. ఎస్. పి అశోక్ వర్ధన్, దర్శి సి. ఐ షేక్ సమి ఉల్లా, ఎస్.ఐ సుమన్ సందర్శించి వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దేవిడ్ మృతి తీరని లోటు అని డిఎస్‌పి అన్నారు. వారి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ను డి. ఎస్. పి, సి.ఐ అందచేశారు. శాఖ పరంగా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని డి. ఎస్. పి తెలిపారు.

# క్యాన్సర్ నుంచి చర్మ సంరక్షణ వరకు టమాటాతో ఆరోగ్య ప్రయోజనాలు..!



ప్రపంచవ్యాప్తంగా కిచెన్‌లో లేదా వంటశాలల్లో ప్రధానమైన పాత్ర పోషిస్తుంది టమాటా. ఇది పోషకాహారానికి పవర్‌హౌస్ లాంటిది.సలాడ్‌లు, జ్యూస్‌లు, కూరలు మరియు సూప్‌ల వంటి వివిధ వంటకాలకు కేంద్రంగా ఉన్న టమాటాలకు అతిపెద్ద ఉత్పత్తిదారుగా భారతదేశం ఉద్భవించింది. టమాటాలో ఉన్న గొప్ప పోషకాహారాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.టమాటాలో విటమిన్లుూా, ఖ, దీ1, దీ3, దీ5, దీ6, దీ7, జ,ఫ్వ, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, క్రోమియం, కోలిన్, జింక్ మరియు ఫాస్ఫరస్‌తో సహా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉన్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (చీ×చీ) ప్రకారం, 100 గ్రాముల పండిన టమోటాలు తీసుకుంటే అందులోని విలువైన పోషకాలు ఆరోగ్యంగా ఉంచడంలో దోహదపడుతాయి.

| పోషకాహారం | మొత్తం |
|---|---|
| శక్తి | 19 కిలో కేలరీలు |
| కార్బోహైడ్రేట్లు | 2.7 గ్రా |
| మొత్తం కొవ్వు | 0.5 గ్రా |
| | 204 మి.గ్రా |
| విటమిన్ సి | 28 మి.గ్రా |
| ఫోలిక్ ఆమ్లం | 20 మి.గ్రా |
| బీటా కారోటిన్ | 905 మి.గ్రా |
| విటమిన్ ఎ | 151 మి.గ్రా |

ముంబయికి చెందిన పోషకాహార నిపుణులు రమా దేశ్‌పాండే టమాటాల క్యాన్సర్‌కు నివారణల పనిచేయడంతోపాటుచర్మ ఆరోగ్యం మరియు గుండె రక్షణకు చాలా మేలు చేకూరుస్తుందని వెల్లడించారు టమాటాలలోని ఒక ముఖ్యమైన సమ్మేళనం, లైకోపీన్, కొన్ని క్యాన్సర్లు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టమాటాలను ఉడికించినప్పుడు దాని ప్రభావం పెరుగుతుంది, క్యాన్సర్ నిరోధక లక్షణాలను పెంచుతుంది. టమాటాలు చర్మ ఆరోగ్యం, మధుమేహం నిర్వహణ మరియు బరువు తగ్గడంలో సహాయపడటంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఐరన్ మరియు పొటాషియంతో పాటు విటమిన్లు సి మరియు ఎ లు మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఉదాహరణకు, టమాటా జ్యూస్‌ని అప్లై చేయడం వల్ల వడదెబ్బ నుండి ఉపశమనం పొందవచ్చు మరియు దీని వినియోగం చర్మ ప్రకాశానికి ఉపయోగపడుతుంది. ఇంకా, టమాటాలు టైప్-2 డయాబెటిస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించగలవని, కౌమారిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ వంటి సమ్మేళనాల ద్వారా ధూమ పానం యొక్క హానికరమైన ప్రభావాల నుండి రక్షించగలవని అధ్యయనాలు సూచిస్తున్నాయి. తక్కువ కేలరీలు మరియు అధిక ఫైబర్ కంటెంట్ కోసం చూస్తున్నవారికి టమాటా ఒక్క చక్కటి పరిష్కారం అని చెప్పొచ్చు. అధిక బరువు ఉన్న వారికి టమాటా ఒక చక్కటి మెడిసిన్‌లో పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. టమాటాలు పలు రకాల వంటల్లో ఉపయోగకరంగా ఉండటమే కాదు పోషకాహార వరం కూడా అని చెప్పొచ్చు. వాటిని ఆహా రంలో చేర్చడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరడంతో పాటు సమతుల్య భోజనంలో భాగంగా తప్పనిసరిగా టమాటా తీసుకోవాలని న్యూట్రిషియన్లు చెబుతున్నారు.

## ముఖంపై మచ్చలు పోవాలంటే..? వారానికి ఓసారైనా ఆవిరిపట్టండి



ముఖంపై గల మచ్చలు తొలగి పోవాలంటే వారానికి రెండు సార్లు ముఖానికి ఆవిరి పట్టాలి. వస్తున్నది వేసవి కాలం కావడంతో ఎండలో తిరగడం ద్వారా చర్మం కమిలిపోతుంది. అలాంటప్పుడు చర్మం నిర్జీవంగా మారుతుంది. అందుకే ఏదైనా క్రీమును ముఖానికి రాసుకుని మ ృదువుగా మర్దన చేసుకుని ఆవిరిపడితే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. చర్మానికి తేమనిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను తొలగించుకోవాలంటే.. ఆవిరి స్నానానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుబాటులో లేనప్పుడు కనీసం ముఖానికైనా ఆవిరి పడితే మేలు. అయితే నీరు మరీ వేడిగా మసలుతున్నప్పుడు ఎక్కువ సమయం ఆవిరి పట్టకూడదు. అలా చేస్తే చర్మం ఎర్రగా కందిపోతోంది. ముఖం మీద విపరీతంగా మొటిమలున్న వారు ఆవిరికి దూరంగా ఉండటం మంచిది. ఆవిరి పట్టడం ద్వారా ముఖ చర్మంలో రక్తకణాలు ఉత్తేజితమవుతాయి. రక్త ప్రసరణ బాగా జరుగు తుంది. చర్మ కణజాలానికి సరిపడా ప్రాణవాయువు అందుతుంది.

# ఇలాంటి ఆపిల్స్‌ని అస్సలు కొనొద్దు..



మేజర్‌న్యూస్: ఆపిల్స్ తినడం ఆరోగ్యానికి మంచిదని చాలా మందికి తెలుసు. కానీ, కొనేటప్పుడు కొన్ని జాగ్రత్త లు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి. ఆరోగ్యంగా ఉండేందుకు రోజుకి ఓయాపిల్ తీసుకోవడం మంచిది. ఇందులో పోష కాలు పుష్కలంగా ఉంటాయి. కొంత మంది వీటిని బ్రేక్‌ఫాస్ట్‌లో తింటారు. ఆపిల్స్‌లో ఫైబర్, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ శరీరాన్ని అనేక సమస్యల నుండి కాపాడతాయి. అలాగే, ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. అయితే, సరైనవి తింటేనే ఆరోగ్యానికి చాలా మంచిది. వాటిని ఎలా గుర్తించాలో తెలుసుకోండి.

**ఆపిల్ పరిమాణం..**

మీరు మంచి రుచిగా ఉండే ఆపిల్స్ తినాలనుకుంటే వాటిని కొనేటప్పుడు అవి చిన్న పరిమాణంలో, సాధారణ బరువు ఉండేలా చూడండి. ఎందుకంటే, పెద్దగా ఉండే యాపిల్స్ చెడిపోయే అవకాశం ఉంది. అదే విధంగా, ఎక్కువగా బరువుగా ఉండే ఆపిల్స్ కూడా మంచివి కాదని గుర్తుపెట్టుకోండి.

# రోటరీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య పురస్కారాలు ప్రధానం

అద్దంకి, మేజర్ న్యూస్: సమాజంలో వివిధ వృత్తులలో నైపుణ్యం చూపించిన పదిమంది కి వృత్తి నైపుణ్య పురస్కారాల ప్రధాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పట్టణంలోని గీతా మందిరం నందు జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు చిన్ని మురళి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోఅన్ని వృత్తులు గౌరవించ దగినవని, ఏ వృత్తిని చిన్న చూపు చూడరాదని, అన్ని వృత్తుల వారు ఒకరికొకరు పరస్పరం సహకరించుకుంటూ, గౌరవించుకుంటూ మెలిగినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో సాగుతుందని పేర్కొన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలకు, శాలువా, జ్ఞాపిక, పూలమాలతో నూతన వస్త్రములతో ఘనంగా సత్కరించారు.



**పురస్కారం పొందినవారిలో....**

చెన్నుపల్లి సుబ్బారావు, మున్నంగి వెంకటరావు, మేడా సత్యనారాయణ, మునుగోటి లక్ష్మి స్వరాజ్యం, వీరేపల్లి సూర్యనారాయణ, గోగులమూడి శేషగిరిరావు, అద్దంకి పున్నయ్య, ఇండ్ల అంజలి, మర్రిపూడి వెంకటేశ్వర్లు, పెద్దిశెట్టి వెంకటాద్రి ఉన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య ), డాక్టర్ ఉబ్బా దేవ పాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, మలాది శ్రీనివాసరావు, అళహరి హరి ప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, తమ్మన శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, కొల్లిపర నాగయ్య, చామర్తి గురుశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ విద్యాశాఖ అధికారికి అభినందలు తెలిపిన బిటిఏ

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు డివిజన్ డెప్యూటీ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంవివి ప్రసాద్ రావును బహుజన టీచర్స్ అసోసియేషన్( బి టి ఏ )తరుపున కలిసి అభినందనలు తెలిపారు. ఈ



సందర్భంగా డివిజన్లోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యాభివృద్ధి కార్యక్రమాలకు బిటిఏ పూర్తి తోడ్పటునందిస్తుందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమములో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు, రాష్ట్రఉపాధ్యక్షులు కట్టారమేష్ ,కందుకూరు డివిజన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా , నాయకులు కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కొప్పోలు శ్రీనివాసులు , చొప్పర కొండలరావు, వలేటి మాలకొండయ్య, బాపట్లశివన్నారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

## ఉద్యోగికి ఘన సన్మానం

గిద్దలూరు, మేజర్న్యూస్: నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న సలోమి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి పదవి విరమణ పొందుతున్న సలోమీని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రసంగిస్తూ విధుల్లో చేరిన నాటి నుంచి అంకితభావంతో విధులు నిర్వర్తిస్తు అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి ప్రతి ఒక్కరితో చెరగని చిరునవ్వుతో స్నేహభావంతో ఉంటూ క్రమ శిక్షణతో విధుల్లో చాలా గుర్తింపు తెచ్చుకొని అంకిత భావంతో విధులు నిర్వర్తించారని పదవీ బాధ్యతలు నుంచి తప్పుకున్న తర్వాత శేష జీవితాన్ని ఆయురా రోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు ఆర్ది రామకృష్ణారావు ఖాతాదీపిక కమిషనర్ శ్రీనివాసరావు, నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాల తనిఖీ

### - ఆందోళనలో వాహనాల యజమానులు

త్రిపురాంతకం, మేజర్న్యూస్: మండలంలో ద్విచక్ర వాహనాల ధ్రువీకరణ పత్రాలు విక్రయ దారులకు సంబంధించిన వాహన యజమానుల ఆధార్ కార్డులు తదితర కాగితాలు లేని వాహనాలను పోలీసులు వారం రోజులుగా గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో ధృవీకరణ పత్రాలు సక్రమంగా లేని వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షో రూమ్లో కొనుగోలు చేసిన వాహనాలకు మాత్రమే వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉంటున్నాయి. మరికొందరు ఆధార్ కార్డు లేని వారి వద్ద నుండి కొనుగోలు చేసిన వాహనాలకు సరైన ఆధారాలు లేవని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఒకరి వద్ద నుంచి మరొకరు కొనుగోలు చేసిన వాహనాలకు విక్రయించిన వాహనదారులు ఆధార్ కార్డులు విక్రయ ధ్రువీకరణ పత్రము ఇవ్వనందున అటువంటి వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో గ్రామాలను రైతు వారి కుటుంబాలు కాగితాలు సక్రమంగా లేని వాహనాలు కొనుగోలు చేయడం వల్ల పోలీసులకు వాహన యజమాని చెప్పే సమాధానం సరికాదని పోలీసులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఒకరు వద్ద నుంచి మరొకరు కొనుగోలు చేసిన వాహనాలకు ఇలాంటి సర్టిఫికెట్ లేనందువల్ల పోలీసులు తనిఖీలు నిర్వహించి వాహనాలు తీసుకెళ్తున్నట్లు మండలంలోని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో వాహనాలు కొనుగోలు చేసిన వారికి తగిన సూచనలు సలహాలు సక్రమంగా చెప్పి వాహన



యజమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు పోలీసు శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఎస్సై సాంబశివయ్యను వివరణ కోరగా వాహనం కొనుగోలు చేసేటప్పుడు అందుకు సంబంధించిన వాహన ధ్రువీకరణ పత్రాలు అన్ని చూసుకొని కొనుగోలు చేసుకోవాలని గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించి వాహనాలు దొంగిలించి సర్టిఫికెట్లు సక్రమంగా లేని విక్రయించడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అలా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వాహనం కొనుగోలు చేయగానే కొనుగోలు చేసినవారి నుండి వాహనాన్ని కొనుగోలు చేసిన యజమాని తన పేరుతో వాహనానికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను మార్చుకోవాలని అలా చేయని పక్షంలో చట్టరీత్యా వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్లో ఉంచుతామని ఎస్సై సాంబశివ అన్నారు. కాగా పూర్తి కాగితాలు తెచ్చుకున్న వారికి స్టేషన్లో ఉన్న వాహనాలను తిరిగి కాగితాలన్నీ సక్రమంగా ఉంటే వాహన యజమానులకు అప్పచెబుతామని కూడా ఆయన అన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: చలన చిత్ర రంగంలో ధృవతారగా నిలిచిన మహా నటుడు ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు గుర్తు చేశారు. సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సూపర్ స్టార్ కృష్ణ మరియు మహేష్బాబు అసోసియేషన్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో మహిళా మండలిలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ సినీ నటుడుగా సామాజిక సాంఘీక సంఘ సంస్కర్తగా గొప్ప కీర్తిని ఘడించిన మహానటుడు సూపర్ స్టార్ కృష్ణ అని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్కె రఫీ, బొనిగల యోహోను, సూరిబాబు, మౌలాలి, రవి, సుబ్రమణ్యం తదితర కృష్ణ అండ్ మహేష్బాబు అభిమానులు తదితరులున్నారు.



## ప్రసన్నాంజనేయ స్వామికి అభిషేకం గిన్నె, ఉద్దరిణి బహుకరణ

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారికి సింగరాయకొండ మండలం చిన్న కనుమళ్ళ గ్రామానికి చెందిన కాట్రగడ్డ అనిల్ కుమార్ శ్రీ విద్య దంపతులు 1.40లక్షల విలువైన అభిషేకం గిన్నె, ఉద్దరిణి, 20 వేలు విలువైన రెండు ఎయిర్ కూలర్స్, 50 వేలు విలువుగల AC మిషన్ బహుకరించారు. వీటిని శుక్రవారం ఉదయం ఆలయ సహాయ కమిషనర్ టి. సుభద్ర కు అందజేశారు.



## భైరవకోనలో ప్రముఖ ఉన్నతాధికారుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన లో ప్రకాశం జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ అధికారులు డాక్టర్ అరవింద కుమార్ చౌరాస్య, కుమార్ ఆర్. మెహతా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం అర్చకబృందం స్వాగతం పలుకగా శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఇఓ నారాయణరెడ్డి సూచనలమేరకు దేవస్థానం అర్చకబృందం ఉన్నతాధికారులను కుటుంబ సభ్యులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భైరవకోన విశిష్టతను అర్చకులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారుల వెంట తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, డిటి షలోమీ, రెవెన్యూ సిబ్బంది, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



## విజయోత్సవ ర్యాలీలు నిషేధం

దర్శి, మేజర్న్యూస్: సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా ఈనెల 4న దర్శి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ, బాణసంచా కాల్చడం కానీ, వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చలు ్లకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించ డమైనదని దర్శి ఎస్ఐ సుమన్ తెలిపారు. ప్రజలు పోలీస్ సూచనను గమనించి పోలీస్ వారికి సహకరించవలసిందిగా ఎస్ఐ కోరారు. 4న పోలీసులు తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే 9121102162 నెంబర్కు తెలియచేయాలనీ ఎస్ఐ కోరారు.




## పకడ్బందీగా 'పది' పరీక్షలు విజయవంతం

### - చీఫ్ శ్రీనివాసరెడ్డి

గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10.వ తరగతి పరీక్షా కేంద్రంలో శుక్రవారం సోషల్ స్టడీస్ పరీక్షకు 54 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 23 మంది హాజరైనారు. 31 మంది విద్యార్థులు గైహాజరైనారని సెంటర్ చీఫ్ సూపర్ ఇంటెండెంట్ తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియ జేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రం వెలుపలనే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, పకడ్బందీగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లు సమర్థవంతంగా విధి నిర్వహణ చేసినందుకు వీరికి ఛీఫ్ శ్రీనివాస్ రెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డాక్టర్ మొర్రి పిచ్చయ్యలు అభినందనలు తెలిపారు.



# తెలంగాణ సీఎంను కలిసిన ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కనిగిరి నియోజకవర్గం టీడీపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హైదరా బాద్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల గురుంచి, ప్రధానంగా కనిగిరిలో గెలుపు గురుంచి చర్చించుకున్నారు. అలాగే





మత సామరస్యం కోసం జీవితాంతం కృషి చేసిన విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల మృతి చెందగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# పోటీ ప్రపంచంలో నిత్య విద్యార్థిగా ఉండాలి

చీరాల, మేజర్ న్యూస్: ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అభ్యర్థులు పోటీ ప్రపంచంలో నిత్య విద్యార్థిగా ఉండాలని విశ్రాంత గ్రంథపాలకుడు పుల్లగూరు జయశీలరావు సూచించారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాలలో శీలం విద్యాసాగర్ అధ్యక్షతన శుక్రవారం గ్రూపు-2 శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా వేడుకను నిర్వహించారు. ఈ



సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ గ్రూప్-2 మెయిన్స్ శిక్షణా తరగతులు నిజ జీవితంలో అభ్యర్దులకు ఎంతో గాను ఉపయోగపడతాయని గుర్తు చేశారు. అనంతరం శిక్షణ పొందిన అభ్యర్థు లు మాట్లాడుతూ శిక్షణ కొరకు గతంలూ సుధూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయిలు ఖర్చు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు జయశీలరావు, పుష్పరాజు, గ్రూప్-1 అధికారులు రవికుమార్, కరస్పాండెంట్ విద్యాసాగర్ లాంటి వారి వలన ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మెటీరియల్‌తో పాటు మధ్యాహ్నం భోజనం మరియు ఉచిత శిక్షణ అందజేస్తున్నారని అన్నారు. అందుకు వారందరికీ పేరు, పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ రమేష్ తదితరులున్నారు

# రైతులకు విత్తనాలు అందచేయాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో వ్యవసాయం సీజన్ మొదలవుతుంది కాబట్టిమండల వ్యవసాయ అధికారులు వెంటనే కదిలి రైతులకు కావలసిన కంది, మినుము, మిరప, బొబ్బర, జొన్న మొదలగు



నాణ్యమైన విత్తనాలను పూర్తి సబ్సిడీతో రైతులకు అందించాలని కోరుతూ శంకరాపురం గ్రామంలో ఆర్‌బికె అధికారి అగ్రికల్చర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డికి అర్జీ అందచేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి పంట ఏడుకొండలు మాట్లాడుతూ శంకరాపురం విలేజ్ భూములు పోలవరం రెవిన్యూలో ఎక్కువ భాగం ఉన్నయని శంకరాపురం రైతులు పోలవరం వెళ్లేసరికి అయిపోయాయి అని చెబుతున్నారని అక్కడ నుండి మాకు విత్తనాలు అందట్లేదని రైతులు ఇబ్బంది పడుతున్నారని వాస్తవమైన రైతులుకు విత్తనాలను సరఫరా చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గాలి వెంకటేశ్వర్లు, సాంబయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు హైవే రహదారి మరమ్మతులు చేపట్టాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి 565 తారురోడ్డు గుంతలను పూడ్చి ప్రమాదాల నివారణకు అధికారులు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం సమస్య-పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కనిగిరి కొత్తూరు నుండి డిగ్రీ కాలేజీ వరకు హైవే రోడ్డును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డు గుంతలమయం కావడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. గతంలో కూడా ఇదే విధంగా రోడ్డు ప్రమాదాలకు హైవే రోడ్డు కారణము కాగా ప్రకాశం జిల్లా కలెక్టర్ చొరవతో వెంటనే రోడ్డు రిపేరు చేశారని తెలిపారు. మరలా హైవే రహదారి గుంతల మయమై తరచూ ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. హైవే, ఇతర అధికారులు వెంటనే స్పందించి సదరు హైవే రోడ్డును సిసి రోడ్డుగా మార్చాల్సిన అవసరం



ఎంతైనా ఉందని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులకు లేదా సి.సి.రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చౌడిశెట్టి శ్రీనివాసులు నాయుడు,పోలక శ్రీనివాసులు, యాళ్ళ కృష్ణారెడ్డి (చంటి), శ్రీహరి రెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ ఉద్యమ కెరటంలా పనిచేస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ఉద్యమ కెరటంలా పనిచేస్తుందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. స్థానిక కొత్తపేట లోని దాచూరి రామిరెడ్డి స్వర్ణోత్సవ నూతన భవన ప్రాంరభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 50యేళ్ళ కిందట కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి స్థాపించిన యూటీఎఫ్ నేడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విఫలం అయ్యిందని గుర్తు చేశారు. చీరాలలో నిర్మించిన ఈ నూతన భవనం కేంద్రంగా ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం విఠల్‌నగర్ ఎస్ఎఆర్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీరాంజ నేయులుకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, సురేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 4న 144 సెక్షన్ అమలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా ఈ నెల 4న మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావున ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించారన్నారు. త్రిపురాంతకం, పరిసర గ్రామ ప్రజలు పోలీస్ వారి సూచనను గమనించి పోలీస్ వారికి సహకరించవలసిందిగా స్థానిక ఎస్సై తెలిపారు. అదేవిధంగా 4న పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అక్రమ ఇసుక రీచ్‌లను పరిశీలించిన అధికారులు

## - 'సూర్య' కథనానికి స్పందన

దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. సూర్య దినపత్రిక జిల్లా ఏడిషన్‌లో ఓల్టాకు తూట్లు యధేచ్చగా ఇసుక అక్రమ తరలింపు,



మామూళ్ళ మత్తులో అధికారులు అనే కథనం ప్రచురితమైనది. దీనిపై స్పందించిన అధికారులు శుక్రవారం విచారణను చేపట్టారు. మండలంలోని తమ్మలూరు, పోలవరం, కంభం పాడు, మారెళ్ల గ్రామాలలో అధికారులు పర్యటించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే తమకు సమాచారం తెలియచేయాలనీ కోరారు. ఒంగోలు మైనింగ్ ఎఈ మురళీ కృష్ణ, తహసీల్దార్ మధు బాబు, దర్శి సెబ్ ఎస్ఐ కళ్యాణ్, వి.ఆర్.ఓ పున్నారావు, జాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - సీఐ వెంకటేశ్వరరావు

కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉందని ఎవరైనా ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సీఐ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక



ఎన్నికలకు సంబంధించి ఈనెల 4న కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో 144 సెక్షన్, 30 యాక్టు అమలులో ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో నాయకులు ర్యాలీలు, కేకు కటింగ్, బాణా సంచా కాల్చరాదని నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు .సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లు, పోస్టులు పెట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఏమైనా గొడవలు జరిగే పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కౌంటింగ్ రోజున గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హనుమంతునిపాడు, పి.సి.పల్లి ఎస్సైలు శివ నాగరాజు, రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# రెండవరోజు హనుమజ్జయంతి ఉత్సవాలు

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ లోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి రెండవ రోజు శుక్రవారం జరిగాయి.ఉదయం 6 గంటలకు గణపతి పూజ, ఋత్విగ్వరణము, మహన్యాస పారాయణము, ఏకాదశ మన్యుసూక్త



వారాభిషేకము, వేద స్వస్తి, పంచామృతములు, ఏకాదశవిశేష ద్రవ్యములతో సంపూర్ణాభిషేకము, సుందరకాండపారాయణ చండి సప్తశతి సూర్యనమస్కారములు జరిగాయి.అనంతరం 9 గంటలకు మన్యుసూక్తహోమం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా సింగరాయకొండ మండలం చిన్న కనుమళ్ళ గ్రామానికి చెందిన కాట్రగడ్డ వెంకట సాయిరామ్, కాట్రగడ్డ నాగరాజు వ్యవహరించారు. సాయంత్రం 6-45 నిఎఎలకు ప్రదోషకాలమందు లక్ష మల్లిక (మల్లెపూలు) పూజనివేదన, హారతి, మంత్రపుష్పం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా దేనువకొండ గ్రామానికి చెందిన బోడపాటి కళ్యాణ్ కుమార్ గీత దంపతులు, గురజాల మురళీకృష్ణ కళ్యాణి దంపతుల వ్యవహరించారు. పూజా కార్యక్రమాలు అన్నియు వేద పండితులు వంగల హరిశంకరావధాని నేతృత్వంలో జరిగాయి. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ టి సుభద్ర నేతృత్వంలో ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వంటశాలకు ఆధునిక ఆవిరి యంత్రాలు బహూకరణ





అద్దంకి, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలోని వంటశాలకు అవసరమైన ఆధునిక ఆవిరి యంత్రాలను భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు బహుకరించారు. 10 లక్షల రూపాయల విలువైన ఆ పరికరాలను శుక్రవారం ఉదయం బ్యాంకు అధికారులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంక్ ఆర్ ఎం ఎస్ గుణేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు సేవతోపాటు కార్పొరేట్ సామాజిక సేవ అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ప్రస్తుతం 10 లక్షల విలువైన ఆధునిక పరికరాలను అందజేస్తున్నామని ఈ పరికరాలు ఉపకరిస్తాయని తెలిపారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో ఏటీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులు అందంచే హుండీ కానుకలను లెక్కించేందుకు సిబ్బందిని ఆలయానికి పంపిస్తున్నట్లు వివరించారు. సహాయ కమిషనర్ టి. సుభద్ర మాట్లాడుతూ ఆలయం వద్ద నిత్యాన్నదానం జరుగుతుందన్నారు. మంగళ, శని, ఆదివారాల్లో 300 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. చుట్టుపక్కల ఎక్కడా అన్నదానం జరిగే అవకాశం లేనందున పేదలు, భక్తులకు ఎక్కువ మంది ఈ సదుపాయాన్ని ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు.

గతంలో ఆలయానికి అవసరమైన పరికరాలను తాము సూచించిన మీదట ఈ ఆధునిక వంట పరికరాలను బహుకరించినట్లు చెప్పారు. స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందించి, శేషవస్త్రం సమర్పించి గౌరవించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజరు వేదం రాజేష్ బాబు, హెచ్ ఆర్ మేనేజర్లు చంద్రరావు, నళినీకాంత్, ఉద్యోగులసంఘం సహాయకార్యదర్శి వి. శ్రీనివాసరావు, ప్రాంతీయ కార్యదర్శి సీహెచ్. శ్రీనివాసరావు, అద్దంకి శాఖ నిర్వహణాధికారి కాకి రాజేష్ ఉద్యోగుల సంఘంఉపాధ్యక్షులు వుండవల్లి శ్రీరామ్ సుధాకరరావు.డిప్యూటీ మేనేజరు రామిశెట్టి నరసింహారావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ముగిసిన కిడ్స్ సమ్మర్ క్యాంప్

అద్దంకి, మేజర్ న్యూస్: జనవిజ్ఞాన వేదిక అద్దంకి డివిజన్ ఆధ్వర్యంలో గత 12 రోజులుగా జరుగుతున్న కిడ్స్ సమ్మర్ క్యాంప్ 2024 శుక్రవారంతో ముగిసింది.ఈ క్యాంలో మొదటగా కే సి ఎస్ తనూజ (హౌస్ సర్జన్) పాల్గొని పిల్లలలో రక్తహీనత ఏర్పడుట, నివారణ, జాగ్రత్తలు మొదలైన విషయాలను వివరించారు. మారెళ్ళ పీహెచ్సీ నందు హెల్త్ ఎడ్యుకేటర్ గా పని



చేయుచున్న కే ఏ రాజు పాల్గొని విద్యార్థులందరికీ హిమోగ్లోబిన్ టెస్ట్ చేసి రిపోర్టులు ఇచ్చి, విద్యార్థులకు ఐరన్ టానిక్స్ పంపిణీ చేసినారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ జంక్ ఫుడ్స్ మాని వేసి, ప్రతి రోజూ కనీసం ఒక ఫ్రూట్ తింటూ, రెండు పూటలా బ్రష్ చేసి మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. తర్వాత కావూరి ధనలక్ష్మి విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా నేట్రమూర్ 30 హెూమియో మందును ఉచితంగా పంపిణీ చేసారు. తర్వాత సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన 12 రోజుల సమ్మర్ క్యాంపులో విద్యార్థులలో సహజ నైపుణ్యాలను పెంచే ఎన్నో అంశాలలో శిక్షణ ఇవ్వబడినదని, ఇటువంటి కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల లోని ఆంతరంగిక నైపుణ్యాలను వెలికి తీసే విధంగా డ్రాయింగ్, ఒరిగామి, ఫన్ గేమ్స్, ఫన్ మ్యాథ్స్, సైన్స్ ఎక్స్ పెరిమెంట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మాతృభాషా ప్రాముఖ్యత, పజిల్స్, ఆరోగ్యం, పర్యావరణం వంటి ఎన్నో అంశాలలో శిక్షణ ఇవ్వబడినదని, ఈ శిక్షణను ఇంతటితో ఆపకుండా సంవత్సరం అంతా ఈ అంశాలను ప్రాక్టీస్ చేయాలని, మూఢ నమ్మకాలను ప్రశ్నించడం ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. పర్యావరణ సైనికులు, జె.వి.వి. బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. సభా ముగింపు లో భాగంగా విద్యార్థులందరికీ మన్నం త్రిమూర్తులు 40 మొక్కలను విద్యార్థులందరికీ అందజేశారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో ఎంతో సంతోషంగా పాల్గొన్నారు.

# పదవి విరమణ చేయనున్న ఉపాధ్యాయులకు సన్మానం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పదవి విరమణ చేయనున్న ప్రధానోపాధ్యాయులు పెనుబోతు రామారావు, తెలుగు ఉపాధ్యాయులు కసుకుర్తి సుబ్బా



రావులను పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయిని నల్లూరి ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వెంకారెడ్డి మాట్లాడుతూ ఇరువురు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అందరి సహకారంతో మా సర్వీసు విజయవంతం చేయగలిగామని, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ నెంబర్ ప్లేట్లపై ఇష్టం వచ్చిన రాతలు రాస్తే చర్యలు

**- సిఐ ఆవుల వెంకటేశ్వర్లు**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ సర్కిల్ పరిధిలోనీ ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్ల పైన ఫలానా ఎమ్మెల్యే తాలూకా ఫలానా నాయకుడి తాలూకా అని స్టిక్కరింగ్ చేయించిన వాహనాలను గుర్తించి వాటిపైన కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనానికి ఇచ్చిన నెంబర్ కాకుండా ఏ




ఇతర పేర్లు కానీ బొమ్మలు కానీ ఉన్న వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వాహనదారులకు సీఐ హెచ్చరించారు. మోటార్ సైకిల్ వాహనదారులు పై విషయాలను గమనించి వాహన ప్లేట్లపై ఏమైనా ఉంటే తొలగించుకోవాలని అలా లేని పక్షంలో చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కూలీలకు పనిముట్లు ఇవ్వడం ప్రభుత్వాలు మర్చిపోయాయి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార, చలగపార, తట్టలు ఇవ్వటం ప్రభుత్వాలు మర్చిపోయాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల. వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మంగమూరు గ్రామంలో శుక్రవారం ఉపాధి కూలీల దగ్గరకెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పథకం ప్రారంభంలో



మాత్రమే కొద్ది మందికి పలుగు పారలు ఇచ్చారని ఆ తర్వాత ఇవ్వలేదని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు ఇతర వస్తువుల ధరలు కారణంగా జీవనం సాగించటం కష్టంగా మారిందన్నారు. మనిషి చేయగలిగిన శక్తిని దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలి రేటును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేస్తూంటే రెండోవైపు ప్రభుత్వం బడ్జెట్లో ఏటా నిధులు తగ్గిస్తూ వస్తున్నదన్నారని అంటే ప్రభుత్వాలు క్రమేపి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె మస్తాన్, జె.బాబురావు, అచ్చయ్య, బ్రహ్మయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు:డిఎస్పీ

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ఫలితాల సమయంలో సోషల్ మీడియా వేదికగా ఎవరైన రెచ్చగొట్టే పోస్టులను పెడితే వారిపై కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సమాజిక మాధ్యమాలలో ప్రచారంపై తగిన సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ జూన్ 6 వరకు అమలులో ఉంటుంది.144 సెక్షన్ అమలులో ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల సందర్భంగా ర్యాలీలు, డిజెలు అనుమతి లేదన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల ఫలితాల ముందు గానీ, ఫలితాల రోజు గానీ, ఫలితాల తర్వాత గానీ ఎలాంటి ర్యాలీ లకు గానీ, సభలకు గానీ, సమావేశాలకు గానీ అనుమతి అన్నారు. బాణా సంచా కాల్చడం నిషేధమని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# నేడే రక్తదాన శిబిరం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ (ఏపిజిబి) 19వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 1వ తేది శనివారం ఉదయం 10:30 గంటలకు పట్టణంలోని నెహ్రు బజార్‌లో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఏపీజీబీ సీనియర్ మేనేజర్ రామకృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ మహేశ్వరం రఘురాం హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

# జూన్ 1నుంచి ఇంటర్ సెకండీయర్ క్లాసులు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 2024-25 విద్యా సంవత్సరానికి ద్వితీయ సంవత్సరం



విద్యార్థులు తరగతులు జూన్ 1 నుండి ప్రారంభమౌతాయని విద్యార్థిని విద్యార్థులు క్లాసులకు హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించిన మా కళాశాల ఆణిముత్యం కుడుముల అఖిల నకు మా కళాశాల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాలలో ప్రవేశం పొందు విద్యార్థులు ఎవరైనా స్వయంగా కళాశాలకు వచ్చి లేదా గతంలో ఈ కళాశాలలో చదివిన విద్యార్థులను అడిగి తెలుసుకుని కళాశాలలో చేరగలరని కోరారు.

# సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఒకటో తారీఖున పంపిణీ చేయనున్న పెన్షన్ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది చేత ఇంటింటికి పంపిణీ చేయాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి డి సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పెన్షన్ వేయడం కొంతమంది వృద్ధులకు, వికలాంగులకు బ్యాంకుల్లో అకౌంట్ రన్నింగ్ లో లేక లేదా కేవైసీ చేయించుకోక పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి చాలా ఇబ్బంది



పడుతున్నారని కొంతమందికైతే పడిన పెన్షన్ అకౌంట్లో కట్ అవ్వటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా అకౌంట్లు పడిన డబ్బుల్ని తీసుకోవటానికి వృద్ధులు వికలాంగులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచించి ఇవన్నీ ఆలోచించి పెన్షన్ ఇంటింటికి పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన సెయింట్ ఆన్స్ ఫార్మసీ విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము, కాకినాడ వారు 2024 ఏప్రిల్ నెలలో నిర్వహించిన బి.ఫార్మసి మొదటి సం.1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి చీరాలకు చెందిన బి.ఫార్మసి విద్యార్థులు 90.19 శాతం



ఫలితాలు సాధించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటలో తెలిపారు. బి. ఫార్మసి మొదటి సం.1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 90.19 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డా.వి.వి.నాగేశ్వర రావు తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన, మంచి లైబ్రరి సౌకర్యము, అత్యాధునిక ప్రయోగశాలలు, ఉచితముగా ఇంటర్ నెట్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధన, అత్యాధునిక కంప్యూటర్ లాబ్ మొదలైన సౌకర్యాలను కలుగ చేయుటవలన ఈ ఫలితాలు సాధించగలిగామని కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ సంయుక్తముగా తెలిపారు. ఈ సందర్భముగా బి.ఫార్మసి విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఆకాక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల కృషిని, ఆధ్యాపకుల ప్రోత్సాహాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్తమ ఫలితాలు సాధించిన బి.ఫార్మసి విద్యార్థులను అభినందించారు.

## మండలంలో పోలీస్ యాక్ట్ 30, 144 సెక్షన్ - ఎస్ఐ బాజిరెడ్డి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 4వ తేదీన సాధారణ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఫలితాల కౌంటింగ్ సందర్భంగా మండలంలో పోలీస్ యాక్ట్ 30తోపాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ ఎ.బాజిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఎన్నికల సందర్భంగా 6వ తేదీ వరకు అల్లర్లు గొడవలు



చేయరాదని, నలుగురు ఒకచోట చేరి రాజకీయపరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ర్యాలీలు ఊరేగింపులు బాణాసంచా పేలుళ్లు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.

## అర్బన్ కాలనీలో ట్యాంకర్ ద్వారా మంచి నీటిని అందించిన కౌన్సిలర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు అర్బన్ కాలనీలో గత మూడు రోజుల నుండి త్రాగు నీరు రాక ప్రజలు ఇబ్బంది పడడం చూసి ప్రజలు త్రాగు నీరు కోసం ఇబ్బంది పడకుండా ప్రజలకు ట్యాంకర్ ద్వారా త్రాగు నీరును అందించడం జరిగింది. అర్బన్ కాలనీ ప్రజలు వార్డు కౌన్సిలర్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# మారెళ్లలో రూ.20లక్షల విద్యుత్ పరికరాలు చోరీ





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్లలో గల ఎత్తిపోతల పథకం 4కు సంబబం దించిన ముడు భారీ విద్యుత్ టార్న్ ఫారంలు చోరికి గురి అయ్యాయి. 2016లో టిడిపి ప్రభుత్వ హయాంలో 47 కోట్ల రూపాయలతో గుండ్ల కమ్మ నదిపై ఎత్తిపోతల పథకంను ప్రారంభించారు. ఆ ఎత్తి పోతల పథకం ద్వారా మారెళ్ల, నాయుడుపాలెం, గంగన్నపాలెం, సుంకర వారి పాలెం, బలరాం నగర్ గ్రామాల పొలాలకు నీరు అందించేందుకు పథకంను ప్రారంభించి పూర్తి చేశారు. ఆ ఎత్తి పోతల పథకంకు మూడు భారీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేశారు. ఆ ట్రాన్స్ ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ట్రాన్స్ ఫార్మర్‌లను పగుల గొట్టి అందులోని విలువ అయిన సామాన్లును ఎత్తుకు పోయారు. గతంలో కూడా ఇదే విధంగా పోలవరం, ముండ్లమూరు గ్రామాలలో చిలకలేరు వాగుపై ఏర్పాటు చేసిన ఎత్తి పోతల పథకంకు సంబదించిన ట్రాన్స్ ఫార్మర్‌లను దొంగలు ఎత్తుకొని పోయారు. గత ఏడాది నుండి రెండు ఎత్తి పోతల పథకాలు మూలన పడ్డాయి. ఆ గ్రామాలకు చెందిన రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేటికీ ఫలితం లేకుండా పోయిందని అన్నదాతలు అంటున్నారు. దీనిపై మారెళ్ల రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని హనుమాన్ శోభ యాత్రను శుక్రవారం



భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ దూత హనుమాన్ శోభయానయాత్రను ఘనంగా నిర్వహించారు. పాదిలి రోడ్డు లోని రామాలయం వద్ద నుండి ద్విచక్ర వాహనలతో ర్యాలీ నిర్వహిం చారు. పట్టణంలోని పుర విధులలో వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తూ హనుమాన్ పఠనం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## నేడు హనుమాన్ జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హనుమజ్జయంతి సందర్భంగా శనివారం మండలంలోని అతిపురాతనమైన చరిత్రకలిగిన మహిమాన్విత పుణ్యక్షేత్రమైన శ్రీవీరభద్ర ఆంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చింతపూడు పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ళ సరోజనమ్మ వసంతరాజు, దేవస్థానం చైర్మన్ మూరం మొరార్జీ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత సింధూర అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం విశేష పూజలను నిర్వహించనున్నట్లు మధ్యాహ్నం భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం ఆంజనేయస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణను రంగులు పూలమాలలు విద్యుత్తు లైట్లతో అలంకరణ చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా సిఎస్పురం హైస్కూలు సమీపంలో అభయాంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





## నేడు హనుమత్ జయంతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమద్ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు తూర్పు గంగవరం పంచాయతీలోని సోమవరప్పాడు గ్రామంలో ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవా లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పడమర బజారులో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగిందని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవస్థానం కమిటీ వారు తెలిపారు.



## బాబా నామస్మరణతో మార్మోగిన పోలవరం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామం శుక్రవారం సాయి బాబా నామ స్మరణతో మారు మ్రోగింది. ఆ గ్రామంలో షిర్డీ సాయి బాబా మందిరా మహోత్సవ సందర్భంగా బాబా ప్రత్యేక భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కాకడ హారతి, సుప్రభాతం, బాబాకు అభిషేకాలు నిర్వహిం చారు. ఉచిత సామూహిక సత్య వ్రతములు, విరాట్ స్తాయి స్తోత్రం, పఠనం బాబా నిత్య ప్రార్థన పఠనం భక్తులు మిర్వహించారు. దేవాలయంను వార్షికోత్సవ సందర్భంగా వివిధ రకాల పూల మాలతో బాబాని అలకరించారు. దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమం భక్తులు నిర్వహించారు.



## ఉద్యోగ వృత్తిలో మౌలాలి సేవలు ఆదర్శనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విధుల పట్ల అంకితభావం క్రమశిక్షణతో పనిచేసి అధికారులు సహచర సిబ్బంది ఉద్యోగుల మన్ననలు పొంది ఉద్యోగవృత్తిలో ఆదర్శంగా నిలిచిన షేక్ మౌలాలి అభినందనీయుడని పలువురు ప్రముఖులు అన్నారు. శుక్రవారం మండలానికి చెందిన నెల్లూరు ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేస్తున్న షేక్ మౌలాలి పదవీవిరమణ అభినందన సభ నెల్లూరు నగరంలో జరిగినది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగసంఘాల నాయకులు, అభిమానులు, కార్మిక సంఘాల ప్రతినిధులు మౌలాలి దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉద్యోగవృత్తికి అంకిత భావంతో పనిచేసి క్రమశిక్షణతో ఉన్నతాధికారులు మన్ననలు పొందినపుడు వృత్తికి న్యాయం చేసి సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచినట్లు అవుతుందని అందుకు ఉదాహరణ మౌలాలి వృత్తి జీవితం అని ఆయన ఉద్యోగ వృత్తిలో అధికారులు సిబ్బంది సలహాలు సూచనలు తీసుకుని పనిచేసేవారని ప్రతిఉద్యోగికి తాను ఉద్యోగవృత్తి ప్రారంభించినపుడు ఉద్యోగవిరమణ తప్పనిసరి అని ప్రతిఒక్కరు మౌలాలిని ఆదర్శంగా తీసుకుని తమవృత్తికి సేవలు అందించాలని రానున్నకాలంలో మౌలాలి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి ప్రశాంతజీవనం గడపాలని సమాజాసేవలు చేయాలని కోరుకుంటూ మౌలాలి దంపతులకు హృదయపూర్వక ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈసందర్భంగా మౌలాలి దంపతులను కుటుంబ సభ్యులు అభిమానులు ప్రత్యేకంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు, బంధువులు, అధికారులు, ఆర్టీసీ సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.



## హెల్త్ కార్డులు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక గోరంట్ల మల్టీప్లెక్స్ (శ్రీనివాస థియేటర్) వద్ద గోపాలనగరం వెళ్లే రోడ్డులో గల డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం ఉదయం సంస్థ అధ్యక్షులు ఎన్ఎం సుభాని హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ప్రముఖ 21 హాస్పిటల్‌లో ఈ హెల్త్ కార్డు ఓపీ లేకుండా చూడబడుతుందని ,అలాగే వైద్య సేవలు కార్డు హోల్డర్‌కు అందిస్తామని ఈ కార్డు పొందిన వారికి సంవత్సరం పాటు ఈ సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు మోటే భాస్కర్, పాస్టర్ డేవిడ్, నజరుద్దీన్, సందాని, నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ కార్డులను ప్రముఖుల చేతులు మీదుగా ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు.

# లోపాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపుకు చర్యలు

### రైజ్‌ను సందర్శించిన కలెక్టర్ దినేష్ కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపునకు రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేస్తున్న ఏర్పాట్లు ముగింపునకు వచ్చాయి. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ శుక్రవారం ఈ కాలేజీని సందర్శించారు. ఏర్పాట్లు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు, ప్రత్యేకంగా తమ నియోజక వర్గాలకు అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లేలా చేస్తున్న బ్యారికేడ్ ఏర్పాట్లను, సైన్ బోర్డులు ద్వారా ఈ విషయాలను తెలిపేలా వివిధ రంగులలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, ప్రాంగణంలోని ప్రతి కదలికను రికార్డు చేసేలా సిసి కెమెరాల ఏర్పాటును ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి జూన్ 3వ తేదీన తేదీన శిక్షణ కార్యక్రమాన్ని ఈప్రాంగణంలోనే నిర్వహించడంతో పాటు డ్రైరన్ కూడా ఆ రోజునే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ దృష్ట్యా ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బందికి, ఏజెంట్లకు భోజన సదుపాయాలు, పార్కింగ్ వసతి, మొబైల్స్ డిపాజిట్ చేసేలా కల్పిస్తున్న సదుపాయాలపై కూడా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్‌అధికారులు ఉన్నారు.

# ఎటువంటి సమస్య వచ్చినా పోలీస్-శాఖ అండగా ఉంటుంది: జిల్లా ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కొనియాడినారు. మే 31న శుక్రవారం జిల్లా క్యాంపు కార్యాలయంలో ఈ రోజు పదవీ విరమణ పొందిన 4 గురు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. పోలీస్ శాఖకు సుధీర్ఘ కాలంపాటు విశేషసేవలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన 4 గురు పోలీస్ అధికారులకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలిపారు. కె.సిహెచ్.సాంబయ్య 1983 వ సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి, వివిధ పోలీస్ స్టేషన్‌లు, పోలీస్ విభాగాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి పదోన్నతులు పొంది సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి ఇన్స్పెక్టర్ స్థాయిలో ఈరోజు పదవీ విరమణ పొందారు. ఐ.శ్రీనివాసరావు 1989 వ సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి, వివిధ పోలీస్ స్టేషన్ లు, పోలీస్ విభాగాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి పదోన్నతులు పొంది సుమారు 35 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయిలో శుక్రవారం పదవీ విరమణ పొందారు. పి.కాంతారావు 1982వ సంవత్సరంలో ఏ.పీ.ఎస్.పీ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి, సమర్థవంతంగా విధులు నిర్వహించి పదోన్నతులు పొంది సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి ఏ.ఆర్.ఎస్.ఐ స్థాయిలో ఈ రోజు పదవీ విరమణ పొందారు. కె.సిహెచ్.సాంబయ్య 1989 వ సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి, వివిధ పోలీస్ స్టేషన్ లు, పోలీస్ విభాగాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి పదోన్నతులు పొంది సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి ఏ.ఎస్.ఐ స్థాయిలో ఈ రోజు పదవీ విరమణ పొందారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొగాకుకు బానిసకావొద్దు : డిఎంహెచ్‌వో

### – ఒంగోలులో జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ –




ఒంగోలు, మేజర్‌న్యూస్: పొగాకుకు బానిస కావొద్దు, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా బి. సురేష్‌కుమార్ అన్నారు. జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీ వద్ద అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా బి. సురేష్ కుమార్ మాట్లాడుతూ ధూమపానం వలన కలుగు నష్టాలను వివరించారు. పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వలన నరాలు దెబ్బతింటాయని, అందు వలన హార్ట్ ఎటాక్, దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు బానిసలవుతున్నారని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరది మాట్లాడుతూ పొగాకు పదార్థాలను వినియోగించడం వలన అనేక రకాలైన దీర్ఘకాలిక వ్యాధులు, అనేక రకాలైన క్యాన్సర్లకు గురైతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. భగీరథి, ఫ్లోరోసిస్ డాక్టర్ బి. అనిల్ కుమార్, సైకాలజిస్ట్ శ్రీనివాసులు, సోషల్ వర్కర్ రాజేశ్వరి, ఎఫ్‌ఎల్‌వో రాజేష్, నర్సింగ్ స్టూడెంట్స్ రిమ్స్ స్టాఫ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 41వ శ్రీ హనుమజ్జయంతి మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో స్వర్గీయ వనమా హనుమాన్ దాసు దంపతులచే ప్రతిష్ఠించబడిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి కి 41వ జయంతి మహోత్సవాలు శనివారం నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర భజన సమాజం ఆర్గనైజర్ ఆత్మూరి మురళి, సభ్యులు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం గం 9లకు సహస్రనామాలతో స్వామివారికి ఆకు పూజ,అనంతరం భజన కార్యక్రమం జరుగుతుందన్నారు. హనుమజ్జయంతి కార్యక్రమానికి శాశ్వత విరాళాలు ఇచ్చిన దాతలు సహకారంతో జయంతి వేడుకలు అంగ రంగ వైభవంగా జరుగుతాయన్నారు. 2017లో స్వామివారికి వెండి నాగవల్లి దళాలు మద్దుల వెంకటేశ్వరరావు-అనురాధ దంపతులు సమర్పించగా, స్వామివారికి వెండి పూల దండను 2023 లో విజయవాడ వాస్తవ్యులు గార్లపాటి శ్రీనివాసరావు-ఉమ వారి కుమారుడు గార్లపాటి మణి జితేంద్ర-లక్ష్మీ తేజ దంపతులు సమర్పించడం జరిగిందనికమిటీ సభ్యులు తెలిపారు.

స్వామి వారి పూజ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వాసవి దేవాలయాలలో సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భజన సమాజం సభ్యులైన ఆత్మూరి మురళిసూర్యప్రకాశరావు (మురళి), ఆదిన వెంకట సుబ్బా రావు, వేల్పూరి వెంకట్రావు, తలకోల నరసింహారావు, సారథి, కోన సుశీల,మొలబంటి వెంకటరత్నం, పురం నరసమ్మ, యడవల్లి రాజ రాజేశ్వరి తెలిపారు. స్వామి వారి జయంతి మహోత్స వాలకు అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సజ్జల రామకృష్ణా రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా ఉండి చట్టాన్ని గౌరవించకుండా,ఒక క్రిమినల్ గా వ్యవహరిస్తూ,కౌంటింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టినందుకు గాను ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు రాష్ట్రఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రిగ్గింగ్ ద్వారా అనేక చోట్ల అరాచకం చేసినా వైసిపి గెలుపు కనుచూపు మేరలో ఎక్కడా కనిపించలేదని,అందుచేత కౌంటింగ్‌లో బీజేపీ, టీడీపీ, జనసేన కౌంటింగ్ ఏజెంట్ల మీద దాడులకు,వైసిపి ఏజెంట్స్ ను ఉసిగొల్పిన సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుగా అనర్హుడని శ్రీనివాస రావు పేర్కొన్నారు.రాష్ట్రం లో శాంతి భద్రతలు కాపాడబడాలంటే సజ్జల లాంటి సంఘ విద్రోహ శక్తులను అరెస్ట్ చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.సజ్జల అవినీతి పైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని శ్రీనివాసరావు ఎన్నికల సంఘం కు విజ్ఞప్తి చేశారు.